**అంతర్జాతీయ మత స్వేచ్ఛపై యునైటెడ్ స్టేట్స్ కమిషన్ 2026 వార్షిక నివేదికకు సంబంధించిన మీడియా ప్రశ్నలకు అధికారిక ప్రతినిధి ప్రతిస్పందన**

మార్చి 16, 2026

అంతర్జాతీయ మత స్వేచ్ఛపై యునైటెడ్ స్టేట్స్ కమిషన్ 2026 వార్షిక నివేదికకు సంబంధించిన మీడియా ప్రశ్నలకు ప్రతిస్పందనగా అధికారిక ప్రతినిధి శ్రీ రణ్‌ధీర్ జైస్వాల్ ఇలా అన్నారు:

అంతర్జాతీయ మత స్వేచ్ఛపై U.S. కమిషన్ (USCIRF) తాజా నివేదికను మేము గమనించాము. భారత్‌ను ఉద్దేశించి చేసిన ఉద్దేశపూర్వక మరియు పక్షపాతపూరిత వర్ణనను మేము పూర్తిగా తిరస్కరిస్తున్నాము.

గత కొన్ని సంవత్సరాలుగా USCIRF భారతదేశాన్ని వక్రీకృతంగా మరియు ఎంపిక చేసిన కోణంలో చూపిస్తూ, వాస్తవాల కంటే సందేహాస్పద మూలాలు మరియు సిద్ధాంతపరమైన కథనాల పై ఆధారపడుతోంది. ఇలాంటి తప్పుదారి పట్టించే పునరావృత వ్యాఖ్యలు కమిషన్ విశ్వసనీయతనే దెబ్బతీస్తాయి.

భారతదేశం పై పక్షపాత విమర్శలను కొనసాగించే బదులు, అమెరికాలోని హిందూ దేవాలయాల పై జరుగుతున్న విధ్వంసకాండలు, దాడులు, భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకునే ధోరణి, అమెరికాలోని ప్రవాస భారతీయుల పట్ల పెరుగుతున్న అసహనం మరియు బెదిరింపుల వంటి ఆందోళనకరమైన సంఘటనల పై USCIRF దృష్టి సారించాలి.

న్యూఢిల్లీ

మార్చి 16, 2026